కాంగ్రెస్ తప్పులను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- కార్యకర్తలు పార్లమెంటు ఎన్నికలకు సిద్ధం కావాలి
- బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో ఎంపీ నామా

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ నామా నాగేశ్వరరావు, వేదికపై ఎంపీ వద్దిరాజు, తాతా మధు, రేగా కాంతారావు

ములకలపల్లి, ఏప్రిల్ 2 : కాంగ్రెస్ పార్టీ వంద రోజుల్లో చేసిన తప్పులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని లోక్‌సభా పక్ష నేత, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం నర్సాపురం కోటమ్మగుడి వద్ద మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అధ్యక్షతన బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నామా మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ఓడించి ప్రజలు ఇబ్బందులు బాధపడుతున్నారన్నారు. రాబోయే రోజులన్నీ మనవే నని, ఎన్నికల్లో గెలుపు, ఓటములు సహజమన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పార్లమెంటు ఎన్నికలకు సిద్ధంగా ఉండాలన్నారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు మాట్లాడుతూ అబద్ధపు హామీల పునాదులపై కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని, ఆరు గ్యారెంటీలు అమలు చేయడం చేతకాక ఖజానాపై భారం పడిందని సాకులు చెబుతున్నారని విమర్శించారు. ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించి మోసపోయామని ప్రజలు గ్రహించారన్నారు. ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యేలు తాటి వెంకటేశ్వర్లు, మెచ్చా నాగేశ్వరరావు, సండ్ర వెంకటవీరయ్య మాట్లాడుతూ జిల్లాల్లో ముగ్గురు మంత్రులు పని అయిపోయిందని, వర్గపోరుతో కాంగ్రెస్ పార్టీ సతమతమవుతుందన్నారు. అవినీతి మరకలేని నాయకుడు, తెలంగాణ కోసం మొదటి ఓటు వేసిన ఎంపీగా నామాకు చరిత్ర ఉందన్నారు. అలాంటి వ్యక్తిని మళ్లీ పార్లమెంటుకు పంపాలన్నారు. సమావేశంలో ఎంపీపీ మట్ల నాగమణి, జడ్పీటీసీ సున్నం నాగమణి, అన్నపురెడ్డిపల్లి జడ్పీటీసీ లావణ్య, చంద్రుగొండ జడ్పీటీసీ కొణకండ్ల వెంకటరెడ్డి, అశ్వారావుపేట ఎంపీపీ శ్రీరాం మూర్తి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు, ప్రజాప్రతినిధులు మెహ్రా, నందమూరి సురేష్, పామర్తి వెంకటేశ్వరరావు, శనగపాటి సీతరాములు, తాండ్ర రాంబాబు, తుర్రుం శ్రీను, దుర్గాప్రసాద్, తాటి ప్రవీణ్, భవాని, సుశీల, రాజేష్, నాగరాజు, బిక్కుమల్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద 'పోలీస్' మందు పార్టీ

- విధులు గాలికి వదిలి తప్పతాగిన ఏఎస్సై

బూర్గంపహాడ్/సారపాక, ఏప్రిల్ 2: మద్యం, డబ్బు తరలిపోకుండా అంతరాష్ట్ర చెక్‌పోస్టు వద్ద పహారా కాయాల్సిన ఖాకీలు విధులను పక్కనపెట్టి ఇసుక, గ్రావెల్ అక్రమంగా తరలిస్తున్న అక్రమార్కులతో కలిసి తప్పతాగిన ఘటన మండల కేంద్రమైన బూర్గంపహాడ్ అంతరాష్ట్ర చెక్‌పోస్టు వద్ద మంగళవారం ఆలస్యంగా వెలుగుచూసింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... బూర్గంపహాడ్‌లోని ఆంధ్రా సరిహద్దున వేలేరు వద్ద ఏర్పాటు చేసిన అంతరాష్ట్ర చెక్‌పోస్టులో విధులు నిర్వహిస్తున్న ఏఎస్సై సత్యం రాత్రుళ్లు అటు వచ్చిపోయే గ్రావెల్, మట్టి తోలకాల వ్యక్తులతో కలిసి పక్కనే ఉన్న ఓ బెల్టుషాపులో మద్యం సేవిస్తున్నారు. ఇది గమనించిన కొందరు స్థానికులు వీడియో తీయగా ఏఎస్సై సెల్‌ఫోన్ లాక్కునే ప్రయత్నం చేశారు. అప్పటికే కొందరు మీడియా వారు అక్కడకు చేరుకుని ఈ తంతును తమ కెమెరాల్లో బంధించారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

అందుబాటులోకి 'సైబర్ వారియర్స్'

సైబర్ మోసాలకు చెక్ పెట్టేందుకు మెరుగైన సేవలు : ఎస్పీ

సైబర్ వారియర్స్'తో ఎస్పీ రోహిత్‌రాజు

కొత్తగూడెం క్రైం, ఏప్రిల్ 2: నిత్యం కొత్త కోణాల్లో సైబర్ నేరాలకు చెక్ పెట్టేందుకు ప్రజల కోసం 'సైబర్ వారియర్స్'ను అందుబాటులోకి తెచ్చినట్లు ఎస్పీ రోహిత్‌రాజు తెలిపారు. వీటితో ఇకపై మరిన్ని మెరుగైన సేవలు అందించనున్నట్లు చెప్పారు. సైబర్ నేరాలను అరికట్టడంపై ప్రత్యేక శిక్షణ పొందిన సిబ్బందికి మంగళవారం తన కార్యాలయంలో ఫోన్లు, సిమ్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ పోలీస్ స్టేషన్‌కి ఒక సైబర్ వారియర్ చొప్పున జిల్లా వ్యాప్తంగా 28 మంది సిబ్బందిని వారియర్లుగా ఎంపిక చేశామని అన్నారు. సైబర్ నేరాలను అరికట్టడంలో వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చామని తెలిపారు. సైబర్ వారియర్లుగా శిక్షణ పొందిన సిబ్బందికి ప్రత్యేకంగా ఒక ఫోన్ నెంబర్ ఉంటుందన్నారు. సైబర్ నేరాల బారిన పడిన ప్రజలు వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబరుకి కాల్ చేయాలని లేదా ఎన్‌సీఆర్‌పీ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు. బాధితులు ఫిర్యాదులను నమోదు చేసుకుంటేనే నేరాలను ఛేదించడం సులభతరమవుతుందన్నారు. సైబర్ నేరాలకు గురైన బాధితులు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా సైబర్ క్రైమ్ ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్ సముద్రాల జితేందర్, సైబర్ సెల్ సభ్యుడు శ్రావణ్, పీఆర్ఆవో దాములూరి శ్రీనివాస్, సైబర్ వారియర్లు పాల్గొన్నారు.

పలువురిపై కేసు నమోదు

అశ్వారావుపేట, ఏప్రిల్ 2 : పెళ్లి వేడుకల్లో జరిగిన దాడిపై పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని గాండ్లగూడెంలో మార్చి 27న వివాహ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా భోజనాల వద్ద ఘర్షణ జరిగింది. ఈ దశలో జరుపుల హరికృష్ణ, దేవిలపై వాంకుడోతు రాంబాబు, సక్రు, రవి, స్వాతి, కల్యాణి, మాలోతు అలీ బాబు దాడి చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఎస్సై పి.శివరామకృష్ణ తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత

దుమ్ముగూడెం, ఏప్రిల్ 2: అక్రమంగా తరలిస్తున్న మూడున్నర క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పోలీసులు మంగళవారం పట్టుకున్నారు. సీఐ అశోక్ తెలిపిన వివరాలు... మండలంలోని కాటాయిగూడెం గ్రామస్తుడు మహ్మద్ అజారుద్దీన్.. మహదేవపురంలోని రేషన్ లబ్ధిదారుల నుంచి కిలో రూ.10 చొప్పున ములకపాడుకు చెందిన రామకృష్ణ అలియాస్ బాబి సహాయంతో మూడున్నర క్వింటాళ్ల బియ్యం కొన్నాడు. దీనిని చింతూరు మండలం చట్టి గ్రామానికి చెందిన అస్గర్‌కు సరఫరా చేస్తున్నాడు. ఎటపాక మండలం లక్ష్మీపురం వద్ద కూడా బియ్యం సేకరిస్తుండగా పోలీసులు అరెస్ట్ చేశారు. కేసును సీఐ అశోక్ దర్యాప్తు చేస్తున్నారు.

రూ.6.50 లక్షల నగదు పట్టివేత

మణుగూరుటౌన్, ఏప్రిల్ 2: మణుగూరులోని కమలాపురం క్రాస్‌రోడ్డు వద్ద పోలీసులు మంగళవారం వాహనాలు తనిఖీలు చేస్తుండగా ఎటువంటి పత్రాలు లేకుండా తరలిస్తున్న రూ.6.50లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న నగదును ఎఫ్ఎస్‌టీకి అప్పజెప్పినట్లు పోలీసులు తెలిపారు. తనిఖీల్లో మణుగూరు సీఐ సతీశ్‌కుమార్, ఎస్సై రాజేశ్, హెడ్‌కానిస్టేబుల్ రవి, కానిస్టేబుళ్లు సనై, షమీమ్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

సారపాక, ఏప్రిల్ 2: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన ఘటన సారపాకలో సోమవారం రాత్రి చోటుచేసుకున్నది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పోలవరం గ్రామానికి చెందిన పి శంకర్ (45) ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. సోమవారం రాత్రి ద్విచక్రవాహనంపై భద్రాచలం నుంచి స్వగ్రామానికి వెళ్తుండగా ఐటీసీ సమీపంలో యార్డులోకి వెళ్తున్న లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో గాయపడిన శంకర్‌ను అంబులెన్స్‌లో భద్రాచలం ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పోడు భూముల్లో కందకాలు అడ్డగింత

అశ్వారావుపేట, ఏప్రిల్ 2 : పోడు భూముల్లో ఎఫ్‌డీసీ అధికారులు చేపట్టిన కందకాల తవ్వకాలను గిరిజనులు, సీపీఐ ఎంఎల్ – మాస్ లైన్ (ప్రజాపంథా) నాయకులు అడ్డుకున్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో హక్కు పత్రాలు ఇచ్చిన పోడు భూముల్లో కందకాలు ఎలా తవ్వుతారంటూ నిలదీశారు. గిరిజనుల అభ్యంతరంతో అధికారులు తాత్కాలికంగా తవ్వకం పనులను నిలిపివేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని అనంతారం గ్రామ సమీపంలో మంగళవారం ఎఫ్‌డీసీ (ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్) అధికారులు ప్రొక్లైయిన్లతో పోడు భూముల్లో కందకాలు తవ్వుతున్నారు. ఈ భూముల్లో గత కేసీఆర్ ప్రభుత్వంలో సర్వే చేసి గిరిజన లబ్ధిదారులకు హక్కు పత్రాలు జారీ అయ్యాయి. విషయం తెలుసుకున్న పోడు హక్కుదారులు, సీపీఐ ఎమ్ఎల్ –మాస్‌లైన్ నాయకులు ఘటనా స్థలానికి చేరుకుని తవ్వకం పనులను అడ్డుకున్నారు. ఎఫ్‌డీసీ అధికారులతో నాయకులు, పోడు హక్కుదారులు వాగ్వివాదానికి దిగారు. ఎఫ్‌డీసీ భూములు ఆక్రమణకు గురికాకుండా కందకాలు తవ్వుతున్నామని అధికారులు సమాధానం ఇచ్చారు. ఎఫ్‌డీసీ ప్లాంట్ మేనేజర్ చంద్రకళ మాట్లాడుతూ ఎఫ్‌డీసీ భూములల్లో పోడు పట్టాలు ఉంటే అందజేయాలని సూచించారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

పేరు మార్పు
ఏలూరు జిల్లా, కుక్కునూరు మండలం, కోమటిగూడెం గ్రామం చెందిన కూరాకుల చిన్న భద్రం S/o. రాజుయత్నం, అను నేను నా యొక్క పేరును ఎల్.ఐ.సి. భద్రాచలం బ్రాంచి నందు పాలసీ నెం. 687274126 ప్రకారం కూరాకుల సుందర్ రావు @ కూరాకుల చిన్న భద్రం గా ది.02-04-2024 న నోటరీ లాయర్ నర్మద భద్రాచలం గారి వద్ద పేరు మార్పు కొరకు నోటరీ చేయించడం జరిగినది. పై రెండు పేర్లను ఒకే పేరుగా పరిగణించగలరని మరియు పేరు మార్పుపై ఏలాంటి ఫిర్యాదులు అందిన దానికి నేనే బాధ్యత వహిస్తానని తెలియజేయుచున్నాను.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

చలివేంద్రాలు ఏర్పాటు చేయండి

అశ్వారావుపేట, ఏప్రిల్ 2 : ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకుని ప్రజలకు తాగునీరు అందుబాటులో ఉండేలా చలివేంద్రాలు, రాగి జావా కేంద్రాలను ఏర్పాటు చేయాలని మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆలాను కోరారు. కొత్తగూడెం కలెక్టరేట్‌లో మంగళవారం ఆయన కలెక్టర్‌ను కలిసి బీఆర్ఎస్ పార్టీ తరుపున వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించి తాగునీటి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు 'తాటి' తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు సత్యవరపు సంపూర్ణ, మోహన్, దిశా కమిటీ సభ్యులు నారం రాజశేఖర్ ఉన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

పెరిగిన పామాయిల్ గెలల ధర

అశ్వారావుపేట, ఏప్రిల్ 2 : పామాయిల్ రైతులకు ఆయిల్‌ఫెడ్ శుభవార్త ప్రకటించింది. పామాయిల్ గెలల ధరను భారీగా పెంచింది. ఫిబ్రవరిలో టన్ను పామాయిల్ గెలల ధర రూ.13,135 ఉండగా మార్చి నెలకు టన్నుకు ఏకంగా రూ.1,039 పెంచడంతో రూ.14,174కు చేరింది. ఈ ధర మార్చి నెలలో ఫ్యాక్టరీకి తరలించిన గెలలకు మాత్రమే వర్తిస్తుందని మంగళవారం ఆయిల్‌ఫెడ్ జనరల్ మేనేజర్ టి.సుధాకర్‌రెడ్డి తెలిపారు. రైతులు నాణ్యమైన గెలలను ఫ్యాక్టరీకి తరలించాలని, పక్వానికి రాని గెలలు తరలించడం వల్ల నాణ్యత దెబ్బతింటుందని మేనేజర్ ఆకుల బాలకృష్ణ సూచించారు.

బహిరంగసభను విజయవంతం చేయాలి

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

మాట్లాడుతున్న మంత్రి తుమ్మల

ఇల్లెందు, ఏప్రిల్ 2 : హైదరాబాద్‌లోని తుక్కుగూడలో ఈ నెల 6వ తేదీన జరగనున్న కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభను విజయవంతం చేయాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఎన్ని ఇబ్బందులున్నా అమలు చేస్తున్నామన్నారు. బహిరంగ సభ విజయవంతానికి, మహబుబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బలరాంనాయక్ గెలుపు కోసం గ్రామస్థాయిలో సమావేశాలు నిర్వహించాలన్నారు. సమావేశంలో ఇల్లెందు, పినపాక, భద్రాచలం, మహబుబాబాద్, డోర్నకల్, నర్సంపేట ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావ్, మురళీనాయక్, రాంచంద్రనాయక్, దొంతు మాధవరెడ్డి, ఎంపీ అభ్యర్థి బలరాంనాయక్, మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూనంనేని

పాల్వంచ రూరల్, ఏప్రిల్ 2 : నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఏజెన్సీ గ్రామాలైన సారెకల్లు, కారెగట్టు, కోడిపుంజులవాగు, పైసల తండా, పుల్లాయిగూడెం, పునుకుల, పుల్లాయిగూడెం, దేవిజా తండా, నాగారం కాలనీ, వీరూనాయక్ తండా, బిక్కుతండాల్లో మంగళవారం ఆయన విస్తృతంగా పర్యటించారు. ఆయా గ్రామాల్లో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కారెగట్టులో ఆయన మాట్లాడుతూ ప్రణాళికాబద్ధంగా సమస్యలను పరిష్కరించి.. అభివృద్ధి వైపు పయనించేలా చేస్తానన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే అనేక చోట్ల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. చట్టసభల్లో ప్రజల గొంతు వినిపించే ఏకైక పార్టీ తమదేనన్నారు. కార్యక్రమంలో నాయకులు కొత్వాల శ్రీనివాసరావు, ఎస్కే సాబీర్‌పాషా, ముత్యాల విశ్వనాథం, ఎర్రంశెట్టి ముత్తయ్య, వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, అడుసుమల్లి సాయిబాబా, బండి నాగేశ్వరావు, ఉప్పుశెట్టి రాహుల్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఓటుహక్కుపై ఊరూరా అవగాహన

అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 2 : ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు విలువ వెలకట్టలేనిదని, రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటుహక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని అధికారులు విస్తృతంగా మంగళవారం అవగాహన కల్పించారు. అన్నపురెడ్డిపల్లిలో ఎంపీడీవో మహాలక్ష్మి ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు.

పాల్వంచ రూరల్, ఏప్రిల్ 2: మండలంలోని జగన్నాథపురం, బసవతారక కాలనీ, పాండురంగాపురం పంచాయతీల్లో డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో గ్రామ సంఘాల సభ్యులతో ర్యాలీ నిర్వహించారు. మానవ హారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇల్లెందు రూరల్, ఏప్రిల్ 2 : మొండితోగు పంచాయతీలో కార్యదర్శి మోజెస్ ప్రజలకు అవగాహన కల్పించారు. ఓటు వేయడం ప్రతిఒక్కరి బాధ్యత అని ఏపీఎం దుర్గారావు అన్నారు. మహిళాసంఘాలతో అవగాహన ర్యాలీ నిర్వహించారు.

భద్రాచలం, ఏప్రిల్ 2: ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని భద్రాచలం ఆర్డీవో దామోదరరావు అన్నారు. భద్రాచలం మండల మహిళా సమాఖ్య సభ్యులతో ర్యాలీ నిర్వహించారు.

చండ్రుగొండ, ఏప్రిల్ 2 : మండల పరిషత్ కార్యాలయం నుంచి ఇందిరాగాంధీ విగ్రహం సెంటర్ వరకూ ఓటర్లతో భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో అశోక్ పాల్గొన్నారు.

మణుగూరుటౌన్, ఏప్రిల్ 2: మండల పరిషత్ అధికారులు, స్త్రీశక్తి సిబ్బంది ఆధ్వర్యంలో మణుగూరు పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. ఎంపీడీవో, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. స్త్రీశక్తి మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పినపాక నుంచి ఏడూళ్లబయ్యారం క్రాస్‌రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు.

సికిల్ సెల్ ఎనీమియా పరీక్షలు

అశ్వారావుపేట టౌన్, ఏప్రిల్ 2 : పట్టణంలోని పలు వార్డుల్లో స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో వైద్యసిబ్బంది మంగళవారం సికిల్ సెల్ ఎనీమియా పరీక్షలను ముమ్మరంగా నిర్వహించారు. వార్డుల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి రక్త నమూనాలు సేకరించి ప్రత్యేక కిట్ ద్వారా పరీక్షలు నిర్వహించి నిర్ధారణ చేశారు.

'మన ఊరు-మన బడి' పనులు పూర్తి చేయండి

చండ్రుగొండ, ఏప్రిల్ 2 : ప్రభుత్వ పాఠశాలల్లో 'మన ఊరు–మన బడి' పనులు త్వరగా పూర్తిచేయాలని ఎంపీడీవో అశోక్ సూచించారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించి పనులను పరిశీలించారు.

ప్రతి ముస్లిం జకాత్ ఇవ్వాలి

ఇల్లెందు రూరల్, ఏప్రిల్ 2 : పవిత్ర రంజాన్ మాసంలో ప్రతి ముస్లిం తన సంపాదన నుంచి కొంత భాగాన్ని(జకాత్) తప్పకుండా పేద ముస్లింలకు ఇవ్వాలని మదర్సా దారుల్ ఉలుమ్ పల్ల అధినేత ఇనాయతుల్ల రషీద్ అన్నారు. మంగళవారం మోదుగులగూడెంలో రంజాన్ రేషన్ తోఫా పంపిణీ చేశారు.

'సర్వాయి పాపన్న ఆశయాలు సాధిద్దాం'

టేకులపల్లి, ఏప్రిల్ 2 : బహుజన విప్లవవీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఆశయసాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకుల నాగేశ్వరరావుగౌడ్ అన్నారు. మంగళవారం బొమ్మనపల్లి గ్రామంలో గౌడ సంఘం అధ్యక్షుడు నల్లమాస్ శంకర్‌గౌడ్ ఆధ్వర్యంలో పాపన్నగౌడ్ వర్ధంతి నిర్వహించారు.

గ్లోబల్ టెండర్లను రద్దు చేయాలి

టేకులపల్లి, ఏప్రిల్ 2 : కోయగూడెం నుంచి ఇల్లెందు సీఎస్‌పీకి రవాణా చేస్తున్న టిప్పర్ల టెండర్లను సాధారణ టెండర్లుగా నిర్వహించాలని గ్లోబల్ పద్ధతిని విరమించుకోవాలని మోటర్ వర్కర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాయం వెంకన్న అన్నారు. మంగళవారం కోయగూడెం గనిలో ఏర్పాటు చేసిన టిప్పర్ డ్రైవర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే గ్లోబల్ టెండర్ ద్వారా దక్కించుకున్న శ్రీదేవి ట్రాన్స్‌పోర్టు టెండర్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

'రైతునేస్తం'ను సద్వినియోగం చేసుకోవాలి

టేకులపల్లి, ఏప్రిల్ 2 : రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో రైతువేదికల్లో నిర్వహించే రైతునేస్తం కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఇల్లెందు ఏడీఏ వాసవిరాణి అన్నారు. మంగళవారం టేకులపల్లి మండలం ముత్యాలంపాడు రైతువేదికలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమగ్ర వ్యవసాయంపై శాస్త్రవేత్తలు అందిస్తున్న సలహాలను రైతులు పాటించాలని సూచించారు.

చట్టాలు ఉల్లంఘిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

చుంచుపల్లి, ఏప్రిల్ 2: గిరిజన ప్రాంతంలో ఏజెన్సీ చట్టాలను ఉల్లంఘిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు కోరారు. ఈ మేరకు చుంచుపల్లి తహసీల్దార్, ఎంపీవోలకు మంగళవారం వినతిపత్రాలు అందించారు.

'టెట్‌లో పాత ఫీజు విధానాన్నే కొనసాగించాలి'

జూలూరుపాడు, ఏప్రిల్ 2: ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్)కు దరఖాస్తు ఫీజులో పాత విధానాన్నే కొనసాగించి నిరుద్యోగులకు ఫీజుల భారాన్ని తగ్గించాలని ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి షేక్ చాంద్‌పాషా మంగళవారం ఒక ప్రకటనలో కోరారు.

వేసవిలో జాగ్రత్తలు పాటించాలి

భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 2 (నమస్తే తెలంగాణ): వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జేవీఎల్ శిరీష సూచించారు. వడదెబ్బ నివారణ కోసం వైద్య ఆరోగ్య శాఖ చేసే సూచనలను ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు. ఎండాకాలంలో సరిపడా ద్రవాలు తీసుకోవడం మంచిదని అన్నారు. దాహం వేయకపోయినప్పటికీ వీలైనప్పుడల్లా తగినంత నీరు తాగాలని సూచించారు.

'బీఆర్ఎస్ నాయకుల ధర్నా'

భద్రాచలం, ఏప్రిల్ 2: ఎండిన ప్రతి ఎకరా పంటకు రూ.25వేలు ఇవ్వాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ మహబూబాబాద్ కలెక్టరేట్ ఎదుట బీఆర్ఎస్ నాయకురాలు, ఎంపీ మాలోత్ కవిత ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా జరిగింది. పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, భద్రాచలం నాయకులు మానె రామకృష్ణ, ఆకోజు సునీల్, కోలా రాజు తదితరులు పాల్గొన్నారు.

అంబులెన్స్ సౌకర్యం కల్పించాలి

కొత్తగూడెం అర్బన్, ఏప్రిల్ 2: సింగరేణి రిటైర్డ్ కార్మికులకు ఉచిత అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని ఏఐటీయూసీ సెంట్రల్ సెక్రటరీ వంగా వెంకట్ కోరారు. స్థానిక శేషగిరిభవన్‌లో మంగళవారం జరిగిన యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడారు.

జీతాలు సకాలంలో చెల్లించాలి

మణుగూరుటౌన్, ఏప్రిల్ 2: పల్లె దవఖానాల్లో పని చేస్తున్న ఎంఎల్‌హెచ్‌పీ కాంట్రాక్టు వర్కర్లకు ప్రతినెలా జీతాలు సక్రమంగా చెల్లించాలని, పెండింగ్‌లో జీతాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ నాయకుడు సత్రపల్లి సాంబశివరావు డిమాండ్ చేశారు. మంగళవారం మణుగూరు పీహెచ్‌సీ వద్ద ఎంఎల్‌హెచ్‌పీ వర్కర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో ప్రియ, భారతి, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మణుగూరుటౌన్, ఏప్రిల్ 2: సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కొద్దిపాటి నిర్లక్ష్యానికి భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఏఎస్సై శాంతి అన్నారు. మంగళవారం అంబేద్కర్ సెంటర్‌లో ప్రజలకు అవగాహన కల్పించారు. అనవసరంగా వచ్చే మెసేజ్‌లు, లింకులు ఓపెన్ చేయకూడదన్నారు. ఏఎస్సై నిజాంఅలీ, సిబ్బంది పాల్గొన్నారు.

కిరణ్‌కు నివాళి

మణుగూరుటౌన్, ఏప్రిల్ 2: మణుగూరులోని అంబేద్కర్ సెంటర్ ఆటో కార్మికుల అడ్డా వద్ద ఐఎఫ్‌టీయూసీ రాష్ట్ర నాయకుడు, తెలంగాణ ప్రోగ్రెసివ్ ఆటో అండ్ మోటార్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కిరణ్ సంస్మరణ సభను మంగళవారం నిర్వహించారు. కిరణ్ చిత్రపటానికి నివాళి అర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు.

ఆంజనేయస్వామికి అభిషేకాలు

సారపాక, ఏప్రిల్ 2: సారపాకలోని సాకేతపురి ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. స్వామిని ప్రత్యేకంగా అలంకరించగా ఆకుపూజ, హనుమాన్‌చాలీసా, అభిషేకాలు నిర్వహించ